# శ్రీ మహాకామేశ్వరి దేవి

## నిత్య పారాయణ స్తోత్రములు



శ్రీ మహాకామేశ్వరి సేవా ట్రస్టు

For Information about Temple, History, Location, Events, Mandapam facility, Koluvu, Audio of Kolanu Paata, Ammavari stotrams, Videos, Sri Maha Kameswari Seva Trust etc check

website - www.sanskrutionline.com

Email: uyyalamahakameswaridevi@gmail.com

For Koluvu Mandapam Booking call Smt. A. Jyothi @9900465313 and to join Sri Kameswari Devi whatsapp group contact Smt. Rama Deepthi @ 7036025678

For free hard copy of PUJA VIDHANA VRATA KALPAM book:

Sri Akundi Narayana Murty
Akkayapalem Main road, Opposite Union Bank,
Visakhapatnam Phone - 9948094043, 8287713807

Sri Akundi Ravi shankar & Smt. Rama Deepthi
New Delhi Phone 7036025678

Smt. Akundi Lalitha Padma Jyothi
HSR Layout, Bengaluru Phone - 9900465313

Smt. Padmaja,
Vasavi Nagar, Kharkhana,
Secunderabad, Phone 9849800589, 9989924589

Sri Maha Kameswari Seva Trust

**శంకరుల వారి కామేశ్వరీ మంత్రాక్షర మాలికా శ్లోకములు :**

1. ఏణాం కానస భాను మండల లసచ్ఛీ చక్ర మధ్యస్థితాం
బాలార్కద్యుతి భాసురాం కరతలై: పాంశాంకుశౌ భిభ్రతీం!
చాపం బాణ మపి ప్రసన్న వదనాం కౌస్తుంభ వర్ణాంశుకామ్
త్వాం త్వాం చంద్రకళావతం సమకుటా చారుస్మితాం భావయే॥
పైశ్లోకములు, ఉపచార మంత్రార్ధమును, మూల మంత్రార్ధమును,
పరదేవతా తత్త్వమును కూడా తెలుపుచున్నవి

2. శబ్ధ స్వరూప మఖిలం ధత్తే శర్వస్యవల్లభా
అర్ధ స్వరూప మఖిలం ధత్తే ముగ్ధేందు శేఖర:! వాయు సంహిత
ఇదియే పార్వతీ పరమేశ్వర తత్వము. ఆ పార్వతీ పరమేశ్వరులే
కామ కామేశ్వరీలు

3. శ్రీహయ గ్రీవులవారు స్తుతించిన మాతృకా గణములు
బ్రహ్మీ మహేశ్వరీ చైవ కౌమారీ వైష్ణవీతథా
వారాహీ చైవ మాహేంద్రీ చాముణ్డా చైవ సప్తమీ
మహాలక్ష్మీ అష్టమీచ.........” (శ్రీలలితోపాఖ్యానం)
ఆ సప్తమాతృకలకు ప్రతీకలు ఏడుగురు అక్కలు
వారితో కూడిన ఎనిమిదవ మాతృక శ్రీమహాలక్ష్మీ స్వరూపము
ఆ మహాశక్తియే - శ్రీ మహాకామేశ్వరి

4. కామేశ్వరీంచ కామాఖ్యాం కామరూప నివాసినీం
తప్తకాంచన సంకాశాం తాం నమామి స్వరూపిణీం (వ్యాసదేవులు)

5. శ్రీమత్కామేశ్వరీ దేవీం సర్వసిద్ధి ప్రదాయినీం!
కరుణారస సంపూర్ణం వందే మత్కుల దేవతాం!
కామేశ్వరీ మహం వందే మనోభీష్టప్రదాయినీం!
శ్రీగౌరీం వాక&స్రూపాంతాం భక్తానుగ్రహతత్పరాం!

6. ధ్యాయే త్కామేశ్వరీం దేవీం భక్తాభీష్ట ప్రదాయినీం, శ్రీకంఠశూల
కలి తరస్తనోయ కృతోదయాం, పార్వతీ నయనోద్భుతాం
పరానంద ప్రదాయినీం సోదరీ సోదరయుతాం సురాసుర
నమస్కృతాం సువాసిన్యర్చన ప్రీతాం శోభనాం శుద్ధ మానసాం
కుశలాం కోమలాకారాం కూటస్థాం కులదేవతాం!

Sri Maha Kameswari Seva Trust

# శ్రీ కామేశ్వరీ అష్టోత్తర శతనామావళిః

శ్రీమాత్రే నమః
శ్రీమహా రాజ్ఞ్యైనమః
శ్రీమహా కామేశ్వర్యై నమః
శ్రీమత్త్రిపుర సుందర్యై నమః
శ్రీమత్సింహాసనేశ్వర్యై నమః
శ్రీమన్మంగళ దేవతాయై నమః
శ్రీషోడశాక్షరీ విద్యాయై నమః
శ్రీవిద్యాయై నమః
శ్రీకంఠార్థ శరీరిణ్యై నమః
శ్రీమన్నగర నాయికాయై నమః 10
శ్రీమహాకాళ్యై నమః
శ్రీమహాలక్ష్మ్యై నమః
శ్రీమహాసరస్వత్యై నమః
మహామాయాయై నమః
త్రిశక్తి సంయుతాయై నమః
త్రిలోచనాయై నమః
త్రికాలజ్ఞాన సంపన్నాయై నమః
అంబికాయై నమః
అవ్యక్తాయై నమః
అన్నదాయై నమః 20
అమృతాయై నమః
అపర్ణాయై నమః
అనఘాయై నమః
అనుగ్రహదాయై నమః
అమేయాయై నమః
ఆత్మనే నమః
ఆత్మవిద్యాయై నమః
ఆద్యంతరహితాయై నమః
అనందామృతవర్షిణ్యై నమః
ఆదిశక్త్యై నమః 30
ఆదిలక్ష్మ్యై నమః
ఇందిరాయై నమః
ఈశ్వర్యై నమః
విజయాయై నమః
విమలాయై నమః
విశ్వజనన్యై నమః
నిత్యాయై నమః

Sri Maha Kameswari Seva Trust

చిచ్ఛక్తియే నమః
దివ్యాయై నమః
ఉమాయై నమః 40
శివాయై నమః
శివప్రియాయై నమః
శివారాధ్యాయై నమః
శివకామేశ్వరాంకస్థాయై నమః
కామేశ్వర్యై నమః
కామేశ్వర పతివ్రతాయై నమః
కదంబవనవాసిన్యై నమః
కాంతాయై నమః
కామాక్షిణ్యై నమః
కామదాయై నమః 50
కామకళారూపాయై నమః
కామితార్థ ప్రదాయిన్యై నమః
కాలహంత్ర్యై నమః
కమలాలయాయై నమః
కళ్యాణ్యై నమః
కులేశ్వర్యై నమః
కులదేవతాయై నమః

కులాంగనాయై నమః
కులయోగిన్యై నమః
కుండలిన్యై నమః 60
కౌళిన్యై నమః
శాంకర్యై నమః
శ్రీకర్యై నమః
గిరిజాయై నమః
మోహిన్యై నమః
మోహనాశిన్యై నమః
జగన్మోహిన్యై నమః
జగదీశ్వర్యై నమః
జగద్వంద్యాయై నమః
జగద్రక్షణ సంకల్పాయై నమః 70
జగన్మాత్రే నమః
బ్రహ్మవిష్ణు శివాత్మికాయై నమః
పంచబ్రహ్మాసనస్థితాయై నమః
అనేకకోటి బ్రహ్మాండనాయికాయై నమః
నాదబిందు కళాత్మికాయై నమః
శర్మదాయై నమః
శర్వాణ్యై నమః

Sri Maha Kameswari Seva Trust

శుభదాయై నమః
శోభనాయై నమః
సావిత్ర్యై నమః 80
గాయత్ర్యై నమః
వ్యాహృత్యై నమః
వైష్ణవ్యై నమః
వసుదాయై నమః
వరదాయై నమః
వరదహస్తాయై నమః
భద్రాయై నమః
భద్రమూర్త్యై నమః
భద్రకాళ్యై నమః
భువనేశ్వర్యై నమః 90
యోగిన్యై నమః
యోగధారిణ్యై నమః
సర్వోపద్రవ నాశిన్యై నమః

దుర్గాయై నమః
దుర్గమాయై నమః
దుష్ట దూరాయై నమః
దురాచారశమన్యై నమః
రమ్యాయై నమః
రాజీవలోచనాయై నమః
రక్షాకర్త్యై నమః 100
పార్వతీ నేత్ర సంభూతాయై నమః
సప్తసోదరీగణ సంయుతాయై నమః
కనిష్టసోదరద్వయ సంయుతాయై నమః
ఆనంద వాపీ సంతృప్తాయై నమః
వసంతోత్సవ సంప్రీతాయై నమః
జలక్రీడాభిలాషిణ్యై నమః
సర్వమంగళాయై నమః 108
శ్రీమన్మహాకామేశ్వరీ దేవతాయై నమః

Sri Maha Kameswari Seva Trust

# శ్రీకామేశ్వర్యష్టకం

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం కాలశక్తి స్వరూపిణి ।
కాత్యాయని ! మహాదేవి ! కైటభాసురమర్దని ॥ 1
శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం బ్రహ్మవిద్యా స్వరూపిణి ।
కామేశ్వరి ! జగన్మాతః ! సర్వమంగళదాయిని ॥ 2
శ్లో॥ కామేశ్వరి! నమస్తుభ్యం సర్వకామప్రదాయిని ।
కామేశ్వర ముఖాలోక పూర్ణసంతోషశాలిని ॥ 3
శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం సచ్చిదానందవిగ్రహే ।
కామేశ్వరి ! నమస్తుభ్యం కామ్యాకామ్యప్రదాయిని ॥ 4
శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం సదాశివకుటుంబిని ।
సర్వసంపత్ ప్రదేబాలే కులసంకేతపాలిని ॥ 5
శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం కళాకోటి నివాసిని ।
కామేశ్వరప్రియే ! దేవి! కామితార్థప్రదాయిని ॥ 6
శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం సర్వలోక నివాసిని ।
సర్వయంత్రాత్మికే ! దేవి ! సర్వమంత్రస్వరూపిణి ॥ 7
శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం కామకోటి నివాసిని ।
కార్యారంభం కరిష్యామి కల్యాణ గుణశాలిని ॥ 8
శ్లో॥ కామేశ్వర్యష్టకం హిదం యః పఠేచ్ఛుద్ధమానసః ।
సయాతి బ్రహ్మణోలోకం యావదాచంద్రతారకం ॥ 9
శ్లో॥ రక్తాంభోధిస్థపోతోల్లసదరుణ సరోజాధిరూఢాకరాబ్జైః ।
పాశంకోదండమిక్షూద్భవమళిగుణమప్యంకుశం పంచబాణాన్ ।
బిభ్రాణాఽ సృక్కపాలం త్రిణయన వపుషా పీనవక్షోరుహాఢ్యా
దేవీ బాలార్కపర్ణాభవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః 10
శ్లో॥ మరకతాంగీం మహాలక్ష్మీం సర్వదేవాది పూజితాం ।
పద్మహస్తాం త్రిణయనాం దేవీం కామేశ్వరీం భజే ॥ 11

కామేశ్వరీస్తవం సంపూర్ణం.

Sri Maha Kameswari Seva Trust

# శ్రీ మత్కామేశ్వరీ అష్టకము

శ్లో॥ త్రిలోకసంచారి త్రిపురహరమౌళిస్థసుఫణి
ఫణాలగ్నాదిత్యో ఫలవిరచితాం త్ర్యబ్జ కలితాం
త్రివేదాత్మాభద్రాం త్రిదశగణవంద్యాం త్రిణయనాం
భజేహం త్వాం కామేశ్వరి సురపురంధ్రీ జనయుతాం ॥ 1

శ్లో॥ మహత్తేజోరూపాం మణిఖచితసింహాసనపదాం
భవాంభోధేః కోలాం భువనజనసంరక్షణపరాం
సురజ్యేష్ఠాంభోజేక్షణ నిబిడబద్ధాంజలిపుటాం ॥ భజేహం ॥ 2

శ్లో॥ శుభాకారాం దామోదరహరసుర జ్యేష్ఠ కలితాం
పరాం శ్రీ గౌరీవాక్పరమరమణీయాకృతియుతాం
త్రిలోకేరక్తాం తాం శరణరతనేత్రాంత కలితాం ॥ భజేహం ॥ 3

శ్లో॥ అవిద్యాపధ్వంశీం హరిమకుటశోభాం చిత్పదాం
దధన్మాయాకారాం దనుజనికరఘ్నాం కలిహరాం
రిపుచ్ఛేదీం ధీరాం మునిజనసహస్రార్చిపదాం ॥ భజేహం ॥ 4

శ్లో॥ చలన్ముక్తాహారాం సమరరిపు ఘోరాం జయకరాం
కళాధారాం హేమాచలనిభ సుధీరాం శుభకరాం
స్థిరాం వీణాతంత్రీక్వణనతర వార్యుద్భవకరాం॥ భజేహం॥ 5

శ్లో॥ భవచ్ఛేదాసక్తాశ్రితజన సుమందారకలితాం
స్ఫురద్రూపీం వేణీవిజితఘనబృందామఘలతాం
లవిత్రాంతా శేషాగణితగుణ బృందామనుపమాం ॥ భజేహం ॥ 6

Sri Maha Kameswari Seva Trust

శ్లో॥ మృగాక్షీమప్యగ్రాం మునిజనహృదబ్జే నివసతీం
కృపాపూర్ణాం లోకాభయకరసమర్థాం సువదనాం
జగద్ధాత్రీం వేదాంతరిత మహిమానం గుణనిధిం ॥ భజేహం ॥ 7

శ్లో॥ చలద్గంగాభంగోల్లసిత మృదువాక్యాంతవదనాం
అచింత్యామవ్యక్తామసురసురకాంతార్చి తపదాం
కృపాలంబాం శోభావిజితరవిచంద్రాం సువదనాం ॥ భజేహం ॥ 8

శ్లో॥ చిరం భుక్త్వా భోగానిహహిపరమాన్ యస్తు మనుజో
విముక్తః కైవల్యం విమలసుఖమిచ్ఛేత్పరతరం
పఠేత్కామేశ్వర్యష్టకమిద ముదారార్థరుచిరం
త్రికాలేష్వేకాగ్రస్సఖలు పురుషో భక్తి కలితః 9

కామేశ్వరీ అష్టకం సంపూర్ణం.

Sri Maha Kameswari Seva Trust

# కామేశ్వరీ అష్టకం

శ్లో॥ దుష్టజనాభీష్టఘ్నీమిష్టాష్టైశ్వర్యదాయినీం
ఆద్యాం సృష్టిస్థితిలయకర్త్రీం అష్టమశివకన్యకామహం కలయే ॥ 1

శ్లో॥ కళ్యాణగుణసంపన్నాం కారుణ్యామృతసాగరాం
వందారుజనమందారాం వందే కామేశ్వరీం సదా ॥ 2

శ్లో॥ కోమాలాంగీం హేమవర్ణాం కోటి సూర్యసమప్రభాం
కరుణారససంపూర్ణాం వందే కామేశ్వరీం సదా ॥ 3

శ్లో॥ విశ్వరూపీం విశ్వకర్త్రీం విష్ణుబ్రహ్మేశ్వరార్చితాం
విద్యుత్ సూర్యాగ్నినయనాం వందే కామేశ్వరీం సదా ॥ 4

శ్లో॥ రమాగౌరీ వాక్స్వరూపాం రక్షోమూల విఘాతినీం
రంగకేళి సమాయుక్తాం వందే కామేశ్వరీం సదా ॥ 5

శ్లో॥ స్వభక్త పాపసంఘాత నాశనీం భవమోచనీం
అజ్ఞానాంధతమోహంత్రీం వందే కామేశ్వరీం సదా ॥ 6

శ్లో॥ గుణత్రయాత్మికాం లోకజననీం జన్మపావనీం
ఆనందసచ్చిత్స్వరూపాం వందే కామేశ్వరీం సదా ॥ 7

శ్లో॥ భక్తాభీష్ట ప్రదామాద్యాం భర్మడోలాధివాసినీం
భానుకోటిప్రభాయుక్తాం వందే కామేశ్వరీం సదా ॥ 8

శ్లో॥ సోదరీసోదరయుతాం సురనారీసుసేవితాం
సుఖదాం సుందరాకారాం వందే కామేశ్వరీం సదా ॥ 9

కామేశ్వరీ అష్టకం సంపూర్ణం

*రచన :* **కీ॥శే॥ ఆకొండి సీతారామయ్యగారు**

*(వీరి మనుమడు శ్రీ ఆకొండి కామేశ్వర శాస్త్రిగారు. ఆయుర్వేదవైద్యులు, కేశనకుర్రు తూ॥ గో॥ జిల్లా వారి సౌజన్యముతో ప్రచురింపబడినది.)*

Sri Maha Kameswari Seva Trust

# కామేశ్వరీ స్తవము

శ్లో॥ మాతా పితా సఖా బంధుసర్వం కామేశ్వరీమతం ।
తస్యాస్త్వన్యాం నపశ్యామి త్రిలోకేష్వపి దేవతాం ॥ 1

శ్లో॥ జగత్కుంటుంబినీ లోకజననీ కులదేవతే ।
కామేశ్వరి నమస్తుభ్యం తారస్వభవాంబుధేః ॥ 2

శ్లో॥ త్వమేవపోషకా మాతా పితాచ త్వంకులేశ్వరి ।
గతిర్మేనాస్తి త్వత్తోన్యా పాహిమామంబ సర్వదా ॥ 3

శ్లో॥ త్వత్పాద సేవానిరతం త్వదనుగ్రహకాంక్షిణం ।
అనాథంపాహి మాం దేవి కామేశ్వరి కులేశ్వరి ॥ 4

శ్లో॥ అనాథపాలనపరే ఆశ్రితా మరవల్లికే ।
అన్యదైవమజానంతం అనాథం పాలయస్వమాం ॥ 5

శ్లో॥ రక్షమాం త్వంజగద్ధాత్రీ రక్షమాం కులదేవతే ।
రక్ష కామేశ్వరీదేవీ త్వదన్యానాస్తిమే గతిః ॥ 6

శ్లో॥ ధనవృద్ధిం ధాన్యవృద్ధిం కులవృద్ధిం కులేశ్వరి ।
పుత్రపౌత్రాభివృద్ధిర్మే సర్వదే సర్వదా కురు ॥ 7

శ్లో॥ శ్రియం దేహి యశో దేహి జయం దేహి ద్విషోజహిం ।
ఆరోగ్యం దేహి మేదీర్ఘ మాయుః పుత్రాంశ్చ దేహిమే ॥ 8

శ్లో॥ రక్షమామిష్టకామేశి రక్షమాం భువనేశ్వరీ ।
రక్ష రక్షాత్మభక్తం మాం రక్షరక్షేష్టదేవతే ॥ 9

శ్లో॥ కామేశ్వర్యాస్స్తవం పుణ్యం యేశృణంతిపఠంతియే ।
తే సర్వే సర్వకార్యాణి ప్రాప్నువంతి నసంశయః ॥ 10

కామేశ్వరీస్తవం సంపూర్ణం.

Sri Maha Kameswari Seva Trust

# శ్రీ కామేశ్వరీ దేవతా దండకము

శ్రీ మన్మహాదేవి కామేశ్వరీ । సర్వలోకేశ్వరీ । రాజరాజేశ్వరీ । పరమేశ్వరీ । ఈశ్వరీ । మహేశ్వరీ । శాంకరీ । సర్వలోక రక్షాకరీ । నీ నామధేయుండ నీ చరణ దాసుండ । భవ ద్దివ్యపాదాబ్జముల్గొల్చి సేవించి సంస్తుతింప నూహించితిన్ । కృపా దృష్టి వీక్షించి – ప్రసన్న వదనముతో – దయారసము నా పైన ప్రోక్షించి – రక్షింపుమో తల్లీ । భవానీ । శివానీ । రుద్రాణి । శర్వాణీ । కాత్యాయనీ । సహస్ర కోటి భాను ప్రభాదివ్యతేజంబుతో – దేదీప్యమాన నవరత్న ఖచిత మకుటంబుతో – రత్నకంకణ కింకిణి మణి నినదంబుతో కేయూర హారంబుతో – అష్టభుజంబులన్ ఆయుధ ధారివై – చిద్విలాసంబుతో – దివ్యమంగళ స్వరూపంబుతో – భాసిల్లు కామేశ్వరీ । జగన్మాతవై – సహస్ర నామంబులన్ – భిన్నరూపంబులన్ – దివ్యతేజంబులన్ – శోభిల్లు – జగన్మోహినీ । బ్రహ్మ విష్ణు సురేంద్రాదులున్ – నీయడుగు దమ్ముల్గొల్చి – సేవింతురంబా। భైరవీ । సావిత్రీ । గాయత్రీ । భగవతీ। నీమూర్తి – నీకీర్తి – వర్ణింప – నేనెంత । నన్నేలు కృపా సాగరీ । పరబ్రహ్మ స్వరూపిణీ । సకల భువనంబులన్నిండి – వ్యాపించి – నిమిత్త మాత్రంబుగా – హరిహర బ్రహ్మాదులన్ – రక్షింప – వధింప – సృజింప – వేర్వేరు నియమించి – పాలింతు వమ్మా । శాంభవీ । సంగీతగాన వినోదినీ । మృదంగాది వాద్య సమ్మోదినీ । సకలజన పదంబులన్ – దుర్గాంబవీవంచు – శ్యామాంబ

Sri Maha Kameswari Seva Trust

వీవంచు – కామాక్షి – మీనాక్షి విశాలాక్షి వీవంచు – మహాశక్తి యన్భావంబునన్ – సమస్తంబునీవంచు – నిన్గొలుతురమ్మా। కామేశ్వరమ్మా। ఆదిశక్తి। హైమవతీ। లలితా। ఉమా। గౌరీ। భక్తి ప్రపత్తితో మేమిచ్చు ధూపదీపనైవేద్యముల్ – ఉపాహారంబులంగొంచు – మా పూజ – మాసేవలెన్మెచ్చి – మా కోర్కె లీడేర్చవో। దాక్షాయణీ। చండికా। కాళికా। చాముండికా । ధూమ్రాక్ష మూక మహిషా సురాదులంజంపి – నీ పరాక్రమంబున్ – ప్రదర్శింపవో – లోకములో । ఆరామవాసితుల, ఆరామద్రావిడుల ఆకుండి వంశంబులన్ బ్రోవగా – మున్నూరాబ్దంబులన్వెనుక – చౌదంతివలస గ్రామంబులో దక్షిణ దిగ్భాగంబునన్ – తూగుటుయ్యలలో సప్తమాక్కల సహితంబుగా వెలసి – మా యిలవేల్పువైచెన్నొందు కామేశ్వరమ్మా। స్వదోషంబు సైరించి – నేరంబు మన్నించి – సకల సంపత్తులన్ – ఆయురారోగ్య ఐశ్వర్యముల్ – ప్రసాదించి నన్గాచి – రక్షించుతల్లీ। అజ్ఞానముంబాపి – సుజ్ఞానమునిచ్చి – సద్గతింజూపించు మమ్మా। కామేశ్వరమ్మా। ఇవియె – నా నమస్కృతుల్గొమ్ము దేవీ కామేశ్వరీ – నమస్తే నమస్తే। నమస్తే నమః ॥

పార్వతీపురం

*రచన*

**కీ॥శే॥ ఆకుండి కామేశ్వరరావు**

*(వీరి కుమారుల సౌజన్యముతో ప్రచురింపబడినది.)*

Sri Maha Kameswari Seva Trust

## క్రింది నామాలకు అర్థాలు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారి "శ్రీ లలితావిద్య" పుస్తకం నుండి గ్రహించడమైనది

1. "శివ కామేశ్వరాంకస్థా" (52వ నామం)
లలితాదేవిగా పట్టాభిషేకం జరిపేటప్పుడు సాంప్రదాయ బద్ధంగా
పంచ బ్రహ్మాసనం మీద కామేశ్వరుని ఒడిలో అమ్మ కూర్చుంది

2. "శివా" (53వ నామం)
శివా, భవానీ, ఉమా ఈ మూడు నామాలు లలితా సహస్ర నామాలలో
ముత్యాలు
సృష్టికంతటికీ మూలమైనవాడు, సృష్టికి అతీతమైనవాడు శివ. ఆశివునికి
ఈవిడకు వేరేమీలేదు. అని చెప్పడం కోసమే శివా అన్నారు.

3. "కామేశ్వర ముఖాలోక కల్పిత శ్రీగణేశ్వరా" (77వ నామం)
కామేశ్వరుని ముఖాన్ని అమ్మవారు చూడగానే గణపతి వచ్చాడు

4. "కామేశ్వరాస్త్ర నిర్దగ్ధ సభండా సుర శూన్యకా" (82వ నామం)
అమ్మవారు కామేశ్వరాస్త్రము ప్రయోగించారు అనగా పాశుపతా
స్త్రముతో అమ్మవారు సంహరించారు. మహాషోడశీ మంత్రమే కామేశ్వరాస్త్రము

5. "మహాకామేశ మహిషీ" (233వ నామం)
మహిషి అంటే పట్టపు రాణి. మహాకామేశ్వరుని పట్టపురాణి
మహాకామేశ్వరి

6. "కామేశ్వర ప్రాణనాడీ" (373వ నామం)
ప్రాణం ప్రసరించేనాడి. ముఖ్యమైనవి 108 సుషుమ్ననాడికి ప్రాణనాడి అని
పేరు. జ్ఞానము, ఆనందము. అంటే కామేశ్వరీ కామేశ్వరులు, వీరిరువురూ
సంచరించే ముఖ్యప్రాణనాడి-సుషుమ్న. సుషుమ్ననాడియందు
ప్రసరిస్తున్న ప్రధానశక్తి కామేశ్వర ప్రాణనాడి
కామేశ్వరునికి ఈవిడ ప్రాణనాడి. ఇది ఒక అర్థం

7. "మందస్మిత ప్రభాపూర మజ్జత్కామేశ మానసా" (28వ నామం)
కామేశ్వరుని మనస్సు ఆ నవ్వు అనే ప్రవాహంలో మునిపోయింది

8. "కామేశ బద్ధ మాంగళ్యసూత్ర శోభిత కంధరా" (30వ నామం)
శివుడు కట్టిన మంగళసూత్రం అమ్మ కంఠాన ప్రకాశిస్తోంది
యీ నామంలో సౌమంగళ్యమంత్ర బీజాక్షరాలు కూడా దాగి ఉన్నాయి

Sri Maha Kameswari Seva Trust

9. “కామేశ్వర ప్రేమరత్నమణి ప్రతిపణస్తనీ” (33వ నామం)
జగత్తుకు తండ్రి ఒక్కడే అతడే కామేశ్వరుడు
తల్లి ఒక్కరే. ఆవిడ కామేశ్వరి

10. “కామేశజ్ఞాత సౌభాగ్య మార్దవోరు ద్వయాన్వితా” (39వ నామం)
అమ్మవారి ఊరువులు ఎంత మెత్తగా ఉంటాయో అది కేవలం కామేశ్వరునికి మాత్రమే తెలుసు. ఇది దాంపత్యధర్మం. అమ్మవారు శివుని ఒడిలో కూర్చున్నారని చెప్పడం

11. “మహాకామేశ నయన కుముదాహ్లాద కౌముదీ” (403వ నామం)
మహా కామేశ్వరుడు అనగా పరబ్రహ్మస్వరూపుని నయనాలు కుముదాల వలె ఉన్నాయి. అంటే తెల్ల కలువల్లా ఉన్నాయి. అటువంటి మహాకామేశుని నయనాలకు అమ్మవారు అనగా మహాకామేశ్వరి ఆహ్లాదం కలిగిస్తోంది కార్తీక మాసపు వెన్నెలకు కౌముదీ అనిపేరు

Sri Maha Kameswari Seva Trust

## శ్రీ కామేశ్వరిదేవి మంగళ హారతి పాటలు

1. మంగళం మంగళం మంగళమ్మనుచు పాడరే ॥ మంగళం ॥
కామేశ్వరీ దేవికి స్వాగతం పలుకరే ॥ కామే ॥

పుట్టినింటికి వచ్చె కామేశ్వరీ దేవీ ॥ పుట్టి ॥
అక్కలతొ తమ్ములతో సఖులతో గూడి ॥ అక్క ॥
ఆకుండి* వారింటి అందమైనా కొలువు ॥ ఆకుండి ॥
(*ఇచ్చట ఎవరింటి పేరును వారు చెప్పుకొని పాడుకోవచ్చును)
కొలువు చూచే వారి కొంగు బంగారమ్మ ॥ కొలువు ॥
మంగళం మంగళం మంగళమ్మనుచు పాడరే
కామేశ్వరీ దేవికి స్వాగతం పలుకరే ॥

అతివలందరు కలిసి ఆనందముతో ॥ అతివ ॥
ముచ్చటైనా కొలువును చూడవచ్చారమ్మా ॥ ముచ్చటైనా ॥
దివి నుండి దేవతలు మంగళమ్మనుచు ॥ దివి ॥
భువికి దిగివచ్చిరమ్మా మనను దీవించంగా ॥ భువికి ॥

మంగళం మంగళం మంగళమ్మనుచు పాడరే
కామేశ్వరీ దేవికి స్వాగతం పలుకరే ॥
మన కామేశ్వరీ దేవికి స్వాగతం పలుకరే ॥

Sri Maha Kameswari Seva Trust

2. జగముల నేలే ఓ కల్పవల్లీ !
మా ఇంటి కులదేవతై మము బ్రోవ రావే !! ॥ జగ ॥

ఏ పుణ్యమూర్తులు నిన్నిచట ధ్యానించిరో ॥ ఏ పుణ్య ॥
వారి సంతతి నెల్ల వదలి పో లేవులే ॥ వారి ॥
నిను సేవించు భాగ్యము
మాకు కలిగించేవు ॥ నిను ॥
అదియే మా పాలిటి కల్పవృక్షమ్ము ॥ అదియె ॥ ॥ జగముల నేలే ॥

ఏ పూర్వ పుణ్యమో మా భాగ్యమై నిలచె ॥ ఏ పూర్వ ॥
ఇక నీవె సర్వమూ మాకు ఓ దేవి ॥ ఇక నీవె ॥
నీ సేవ యందే తరియింప జేయుమమ్మా ॥ నీ సేవ ॥
శంకరుని దేవేరి రమణి కామేశ్వరి ॥ శంకరుని ॥ జగముల నేలే ॥

3 కావవే కామేశ్వరి దేవీ
కరుణతో మమ్ములను ॥ కావవే ॥

కుల దేవతవై మమ్ము నీవు
కళ్యాణ త్రోవ నడిపించు మమ్మా ॥ కుల
ధాత్రి యందు నీదు మహిమను ధరియింప జేయుమమ్మ ॥ ధాత్రి ॥

కైలాస వాసిని తల్లీ ॥ కామేశ్వరుని అర్ధాంగి వమ్మా ॥ కైలాస ॥
జన్మ జన్మల జనని నీవు మా శ్రీపీఠ నివాసినీ ॥ జన్మ ॥
॥ కావవే కామేశ్వరీ దేవి ॥
కరుణతో మమ్ములను ॥ కావవె ॥

" Haarathi audios are available on website . "

website - www.sanskrutionline.com

Sri Maha Kameswari Seva Trust

# SRI MAHA KAMESWARI SEVA TRUST

(Chowdantivalasa village, Vizianagaram dist., A.P.)

(Registered in Oct 2015)

## List of Seva activities:

1) Sri Kameswari Devi Koluvu Mandapam for free usage to brahmin devotees
2) Puja books, Stotra booklets, Ammavaru photos for free distribution
3) Temple seva activities during all 4 Navaratris - Vastra Alankarana, Pushpa Alankaram, bulk Prasadam
4) Karthika masam Deepa Alankarana seva
5) Nitya pujas, special pujas on festivals, Rudrabhishekam, Homam etc
6) Offering puja items or groceries for prasadam
7) Temple maintenance and development

To sponsor or for more information about the above Seva activities, contact us

Smt. Akundi Sakuntala - 9948094043

Smt. Rama Deepthi - 7036025678

Smt A.L.P Jyothi - 9900465313

Temple and puja information -

Sri Surya Narayana Purohithulu @ 6303267265

Join our WhatsApp group for all temple and seva related activities Audios and Pdf of Stotrams , Kolanu pata, Mangala Haarathi songs , Puja books are available on our website

*www.sanskrutionline.com*

More information on Temple history,  Koluvu process etc are also available on website .

We will be happy to help you guide with any information regarding Kula Devatha Sri Kameswari Devi Aradhana and sevas.

Sri Maha Kameswari Seva Trust

# SRI MAHAKAMESWARI SEVA TRUST

(Chowdantivalasa village, Vizianagaram dist., A.P.)
(Registered in Oct 2015)

Bank Current Account No. 018511100001547
(Customer Code: 49538667)
IFSC Code : UBIN0801852 (Formerly ANDB0000185)
Union Bank (Formerly Andhra Bank)
Akkayyapalem branch, Visakhapatnam

The management of the Trust shall initially consist of the following persons:

**Founding member is Late Sri Akundi Narayana Murty**

***The management of the trust consists of :***

Sri. Akundi Ravi Shankar, Managing Trustee

Smt. Rama Deepthi Muddu, Secretary

Smt. Akundi Lalitha Padma Jyothi, Treasurer

Smt. Akundi Sakuntala, Trust Member

Sri Akundi Bhaskara Rao. Trust Member

Sri Muddu Venkata Rama Krishna Prasad, Trust Member

Sri. A.S. Prabhakar Rao, Trust Member

Sri Amitabh Mutluru, Trust Member



## శ్రీ మహాకామేశ్వరీదేవి కొలువు మండపము

## మూల పీఠము

